ప్రజాశక్తి

బుధవారం 17 డిసెంబర్ 2025 | 8 పేజీలు



గుంటూరు




పల్నాడు

మాణిక్యాలరావు, శ్రీధర్ ఖరారు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి జిల్లా అధ్యక్షుల పేర్లను ఆ పార్టీ అధినేత చంద్రబాబు మంగళవారం రాత్రి ఖరారు చేసినట్టు తెలిసింది. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇవ్వకుండా పార్టీ కోసం నిబద్ధతగా పనిచేసే వారికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారని పార్టీ వర్గాలు తెలిపాయి. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు నియమించగా పల్నాడు జిల్లా అధ్యక్షులుగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను కొన సాగిస్తున్నట్లు తెలిసింది. అధికారి కంగా జిల్లా కమిటీల జాబితాలను ప్రకటించాల్సి ఉంది.



కొమ్మాలపాటి శ్రీధర్, పిల్లి మాణిక్యాలరావు

గుంటూరు జిల్లా అధ్యక్ష పదవి కోసం సీనియర్ నేతలు పోటీపడ్డామాణిక్యాలరావు పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబుకు అనుచరుడుగా ఉన్న మాణిక్యాలరావు ఎంపికలో వీరిద్దరి పాత్ర కీలకంగా ఉన్నట్టు తెలిసింది. గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజామాస్టారు, తాళ్ల వెంకటేష్ యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తదితరులు ఈ పదవిని ఆశించగా బిసి కోటాలో ఎమ్మెల్యే గల్లా మాధవి పేరూ ప్రచారంలోకి వచ్చింది. ఆమెను ఆలపాటి, ఆనంద్‌బాబు, కోవెలమూడి రవీంద్ర వంటి సీనియర్లు వ్యతిరేకించడంతో మాణిక్యాలరావు వైపు చంద్రబాబు మొగ్గు చూపినట్టు తెలిసింది.

టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఎంపికపై కసరత్తు

ప్రస్తుత జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ స్థానంలో మరో దళిత నాయకుడ్ని ఎంపిక చేయడం ద్వారా సామాజికంగా దళితులకు పెద్ద పీట వేశారనే భావనను పార్టీలోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అంతేగాక కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని, 40 ఏళ్ల అనుభవం కలిగిన వారిని పక్కన పెట్టి మధ్యేమార్గంగా మాణిక్యాలరావును ఎంపిక చేసినట్టు తెలిసింది.

గత ఎన్నికల్లో పెదకూరపాడు నుంచి పోటీకి అవకాశం రాకపోవడంతో శ్రీదర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఏడాదిన్నర కాలంలో పలుమార్లు ఎమ్మెల్సీల ఖాళీలను భర్తీ చేసినా శ్రీధర్‌కు మాత్రం అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలోనే ఆయన్ను పల్నాడు జిల్లా అధ్యక్షపదవికి కొనసాగించినట్టు చెబుతున్నారు. జిల్లా అధ్యక్ష పదవుల భర్తీకి సంబంధించి రెండు రోజుల్లో జాబితాలను ప్రకటిస్తామని చంద్రబాబు చెప్పారు.



రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు మంగళగిరిలో నియామక పత్రాలు అందజేసిన అనంతరం ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు....

ప్రధాన వార్త మెయిన్‌లో..

నితీష్‌కుమార్ క్షమాపణ చెప్పాలి : ఆవాజ్

ప్రజాశక్తి-గుంటూరు

ముస్లిమ్ మహిళా డాక్టర్‌ను కించపరిచే విధంగా ఒక కార్యక్రమంలో హిజాబ్‌ను తొలగించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ క్షమాపణ చెప్పాలని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిస్టి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నితీష్‌కుమార్ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న నితీష్‌కుమార్ ఈ విధంగా ప్రవర్తించటం సరికాదని, వ్యక్తి స్వేచ్ఛ, గౌరవం, స్వాభిమానాలకు ఈ చర్య భంగకరమని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కు మత సాంప్రదాయాలను పాటించే ఆర్టికల్ 19 ఉల్లంఘించే విధంగా, మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించిన నితీష్‌కుమార్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రైవేటు యాజమాన్యాలకు హెచ్చరిక

నిబంధనలను ఉల్లంఘించొద్దన్న గుంటూరు డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల శ్రేయస్సుకు ఇబ్బంది కలిగించే విధంగా యాజమాన్యాలు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఒ షేక్.సలీంబాషా హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో పాతబస్టాండ్ వద్ద పరీక్షా భవన్‌లో మంగళవారం సమీక్షించిన డిఇఒ మాట్లాడుతూ కొంతమంది ప్రైవేటు యాజమాన్యాలు అనైతిక అడ్మిషన్లకు పాల్పడుతున్నారని, ఒక పాఠశాలలో విద్యార్థులను వేరొక పాఠశాలలో చేర్చుకొని తర్వాత ఫీజుల విషయంలో వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాఠశాలలు నిర్వహించాల్సిందేనని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల, పరీక్ష ఫీజులు వసూలు చేయరాదన్నారు. నిబంధనలు మీరితే గుర్తింపు రద్దు చేస్తామని, ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని హెచ్చరించారు. సమావేశంలో తెనాలి డిప్యూటీ డిఇఒ శాంతకుమారి, ఎంఇఒలు, నాగేంద్రమ్మ, కామన్ ఎగ్జామినేషన్ బోర్డు చైర్మన్ తిరుమలేష్ పాల్గొన్నారు.



ఉపాధిని దెబ్బకొట్టే బిల్లు ప్రతుల దహనం

వికసిత్ భారత్ గ్యారెంటీ - హర్ రోజ్‌గార్ - అజీవక కమిషన్ గ్రామీణ బిల్లుపై వ్యవసాయ కార్మిక సంఘం నిరసన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానే కొత్తగా వికసిత్ భారత్ గ్యారెంటీ – హర్ రోజ్‌గార్ – అజీవక కమిషన్ గ్రామీణ చట్టం పేరుతో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును సత్వరం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి డిమాండ్ చేశారు. గ్రామీణులకు కాస్తయినా దక్కుతున్న ఉపాధిని పూర్తిగా దూరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఇది వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టమని అన్నారు. ఈ మేరకు బిల్లు ప్రతులను మండలంలోని చిలువూరులో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో మంగళవారం దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శివనాగరాణి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని తలలేని మొండెంలాగా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పూరిత చర్యలకు పూనుకుందని అన్నారు. వామపక్షాల కృషి మేరకు యుపిఎ ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామాల్లో, పేదలు, వ్యవసాయ

▶ 2లో

పార్లమెంట్ స్థాయీసంఘ నివేదిక వక్రీకరణ తగదు

ప్రజాశక్తి-గుంటూరు



విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

వైద్య విద్యపై ఇటీవల పార్లమెంట్ స్థాయీసంఘం ఇచ్చిన నివేదికకు వక్ర భాష్యాలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టడం సరికాదని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ నాయకులు అన్నారు. జనచైతన్య వేదిక హాలులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కమిటీ రాష్ట్రకన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, కో–కన్వీనర్లు కె.ఎస్.లక్ష్మణరావు, వి.లక్ష్మణరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్ స్థాయీసంఘ నివేదికలో పీపీపీ పద్ధతిలో కొత్త మెడికల్ కళాశాలలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని పేర్కొంటే ఇందుకు విరుద్ధంగా నేటి ప్రభుత్వం ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు సంబంధించిన దాదాపు 600 ఎకరాల అత్యంత విలువైన భూములు, లక్షలాది చదరపు అడుగుల నిర్మాణాలు, రెండేళ్లపాటు ప్రైవేట్ యాజమాన్యం నియమించిన వైద్యులు, ఇతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వమే జీతభత్యాలను చెల్లిస్తామని ప్రకటించడం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు పంచిపెట్టడమేనని విమర్శించారు. విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని పార్లమెంటరీ స్థాయీసంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించగా, మన ప్రభుత్వం ఆదిశగా ఎలాంటి చర్యలూ తీసుకుంటున్న దాఖలాల్లేవన్నారు. పీపీపీలో అమలు కాబోతున్న వైద్య కళాశాలపై యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని సిఎం చెబుతున్నా ఆయా మెడికల్ కళాశాలల్లో సిబ్బంది నియమకాలు, రిజర్వేషన్ల అమలుపై స్పష్టతివ్వాలని డిమాండ్ చేశారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్వహణను ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కూటమి ప్రభుత్వం వెంటనే 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరారు. వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులందరినీ కలుపుకొని ఐక్యంగా ఉద్యమించాలని, జనవరి 9న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించాలని, డిసెంబర్ 22న ఆధోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, డిసెంబర్ 18న భారత కమ్యూనిస్ట్ పార్టీ పీపీపీ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతామని సమావేశంలో చర్చించినట్లు వివరించారు. సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి ప్రసంగించారు.



పంట కోత ప్రయోగంపై శిక్షణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంట కోత ప్రయోగం చేపట్టాలని మండల ఎఎస్ఒ ఎస్‌వి.సుబ్రహ్మణ్య సూచించారు. పంట కోత ప్రయోగాలుపై మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం శిక్షణిచ్చారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరి, ప్రత్తి, మిర్చి పైరుల్లో కేటాయించిన వారికి యూనిట్‌ల వారీగా పంట కోత ప్రయోగాలు చేయడం, యాప్‌లోనమోదుపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాండమ్ నంబర్ల వారీగా పంట పొలాలను గుర్తించి, పంట కోత ప్రయోగాలు చేయాలన్నారు.

ఉపాధిని దెబ్బకొట్టే బిల్లు ప్రతుల దహనం

(మొదటి పేజీ తరువాయి)

కూలీలు కొంతమేరకైనా ఉపాధి పొందుతున్నారని, 75 శాతం పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు జరుగుతాయని చెప్పారు. అయితే ఈ చట్టం వ్యవసాయానికి, రైతులకు నష్టం చేస్తోందంటూ కేంద్రం అసత్యాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. పంటలకు మద్దతు ధరలు కల్పించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం చివరికి రైతులు సమస్యలకు ఉపాధి పనులు కారణంగా చూపుతున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు సమకూర్చాల్సి ఉండేదని, కొత్త బిల్లులో దీన్ని 60:40గా మార్చడం ద్వారా కేంద్రం తన బాధ్యతల నుండి వైదొలిగి రాష్ట్రాలపై భారం మోపడానికి సిద్ధమైందని, దీనివల్ల కూలీలకు పని దొరకడమే కష్టమవుతుందని తెలిపారు. ఇప్పటికే రెండు పూటల పని విధానం, ఇతర నిబంధనలతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, తాజా బిల్లుతో మరింత నిస్తేజంగా మార్చబూనుకున్నారని విమర్శించారు. దీన్ని తిప్పికొట్టేందుకు వ్యవసాయ కూలీలంతా ఐక్యంగా పోరాడాలన్నారు. నిరసనలో సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు, నాయకులు కె.జోజి, జి.బాల చంద్రుడు, ఎం.అంజయ్య కె.ప్రభాకర్‌రావు, బి.దిబ్బరాజు, బుజ్జి, కె.శ్రీరాములు, ఎన్.నరసింహారావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - వెల్దుర్తి

సిరిగిరిపాడులోని ఎంపిపి ఎస్‌హెచ్ డబ్ల్యు పాఠశాలను ఎంఇఒ ఎమ్‌డి ఖాసీం మంగళవారం తనిఖీ చేశారు. 75 రోజుల ఎఫ్‌ఎల్ఎన్ ప్రణాళికను అమలు పరచు తీరును పరిశీలించారు. అనంతరం మాట్లా డుతూ విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూసుకోవా లని అన్నారు పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గురువయ్య మాట్లాడారు. కార్యక్రమం లో సిఆర్పి శ్రీ శ్రీనివాస రావు పాల్గొన్నారు. అనంతరం వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులజరుగుతున్న వందరోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించి హెచ్ఎం, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు జరగాలని, దానికి విద్యార్థులంతా హాజరవ్వాలని చెప్పారు. స్లిప్ టెస్టులు నిర్వహించిఎప్పటికప్పుడు మార్కులు పోస్ట్ చేయాలని జవాబు పత్రాలను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు.



టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

గుండెపోటు బాధితులకు అత్యవసర సమయంలో అందించే టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ పై ప్రజలలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ ఎం ప్రసూన అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. హాజరు, ఓపి రిజిస్టను పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ గుండెపోటు బాధితులకు ఖరీదైన టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్‌ను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుం దన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ముఖ ఆధారిత హాజరును విధుల సమయాన్ని నిర్ణీత సమయంలో నమోదు చేయా లన్నారు. హాజరుతో జీతాల అనుసంధానం చేసేం దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారిణి కె హేమలత, వైద్యురాలు కె.సునీత, పి రేణుక పాల్గొన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ ఎం ప్రసూన



ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న రైతులు

సాగు నీరివ్వాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఏప్రిల్ నెల వరకు సాగునీరు ఇవ్వాలని మండలంలోని అబ్బరాజుపాలెం గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం మండలంలోని అబ్బరాజుపాలెం గ్రామంలో ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతుల ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే చివరి భూముల వరకు నీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పెదకూరపాడులో పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు, రేపల్లె-సికింద్రాబాద్ ఫాస్ట్ ప్యాసింజర్‌కు హాల్ట్ కల్పించాలని వినతిపత్రం అందించారు. గ్రామంలోని అధికారులతో, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో పలు గృహాలకు కెళ్ళి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ,సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండవీటి ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు ఘట్టమనేని భాస్కరరావు, మండల వ్యవసాయాధికారి డి. కృష్ణయ్య, మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, విద్యుత్ అధికారి రామకృష్ణ, ఇరిగేషన్ ఎన్ని వాళ్లే కొట్టించింది అధికారి చిరంజీవి రెడ్డి, ఇంకా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోటరీ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఆద్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో కట్టుబడివారిపాలెం గ్రామంలోని ఎంపిపిఎస్ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెన్నంశెట్టి సాంబశివరావు, ప్రధానోపాధ్యా యులు కనపర్తి హనుమయ్య, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. చెంచిరెడ్డి, డాక్టర్ ఏ. శాంతిశ్రీ పాల్గొని 234 మంది విద్యార్థులకు, 56 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలిపారు. వైద్య శిబిరంలో రోటరీ క్లబ్ కార్యదర్శి బి. మునీందర్ రెడ్డి, డైరెక్టర్ లింగా ఆంజనేయులు, కాకుమాను శ్రీనివాసరావు, జె.రాధాకృష్ణ, తాళ్ల రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యురాలు



నియామక పత్రాలతో విద్యార్థులు

14 మంది 'భావన' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట లోని భావన డిగ్రీ (విక్టరి) కళాశాలలో మంగళవారం ప్రఖ్యాత ఈఎస్ఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు కళాశాలకు చెందిన 90 మంది విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చాటిన 14 మంది విద్యార్థులు రూ 3 లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ పి. వేణు గోపాల్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, టిపిఒ డి.శివ గణేష్, కళాశాల అధ్యాపక అద్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు 'కృష్ణవేణి' విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈనెల 14న నకరికల్లు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సినియర్ బాలబాలికల ఖోఖో జిల్లా జట్టును ఎంపిక చేశారని జట్టులో తమ కళాశాల విద్యార్థులు మహిళల విభాగంలో ఎం.శిరీష, బి.అలేఖ్య, ఎం.హేమలత పురుషుల విభాగంలో యు.తిరుపతిరావు, ఆర్.శ్రీనివాస్ నాయక్, ఎన్. ప్రణదీప్ ఎంపికయ్యారని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంక టేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24, 25, 26 తేదీలలో కృష్ణా ల్లా గుడివాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతినిధ్యం వహిస్తారని కళాశాల పిడి ఆదిబాబు తెలిపారు.



ఎంపికైన విద్యార్థులు

ఎన్‌ఇసిలో విజయ్‌దీవస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విజయ్ దివస్ సందర్భంగా ంగళవారం నరస రావు పేట ఇంజనీరింగ్ కళాశాలలో 05 కోయ్ ఎన్‌సిసి ఆధ్వర్యం లో విజయోత్సవ క్యాండిల్ ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1971 లో భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకునే రోజే విజయ్ దివస్‌అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ల త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని, యువతలో దేశ భక్తిభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్‌సిసి అధికారి లెఫ్ట్ నెంట్ మేడి కొండ రాజేష్ బాబు, కళాశాల డీన్ డాక్టర్ పి. హరికృష్ణ ప్రసాద్, సీనియర్ క్యాడెట్లు సిహెచ్. మణికుమార్, పి.గీతా, ఎన్.సాహిత్య రెడ్డి, కె.గురు సాయి, బి.కిషోర్ బాబు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నియామక పత్రాలతో విద్యార్థులు



మాట్లాడుతున్న దారునాయక్, తదితరులు

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెడుతోందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ అన్నారు. సోమవారం రాత్రి విజయపురి సౌత్‌లోని శ్రీ మాతా జగదాంబ, సేవాలాల్ మహారాజ్, అభయాంజ నేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్‌లో విజేతగా నిలిచిన సేవాలాల్ మహరాజ్ జట్టుకు రూ.8 వేల బహుమతి అంద జేశారు. విజయపురి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపు కోటయ్య, మైలపల్లి అప్పలరాజు, మస్తాన్, మేఘావత్ చంద్రునాయక్, కమిటీ సభ్యులు పాత్లావత్ రాం చంద్‌నాయక్, హతీరాంనాయక్, కొందండ రామనాయక్ పాల్గొన్నారు.

'వాటర్ బెల్'ను అమలు చేయండి

ప్రజాశక్తి -వినుకొండ

ప్రతి పాఠశాలలో "వాటర్ బెల్" తప్పకుండా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ చీఫ్‌విప్, విను కొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ షేక్ దస్తగిరి సూచనలతో ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధి లోని అన్ని పాఠశాలల్లో ఈ వాటర్ బెల్ ప్రోగ్రామ్‌ను క్రమం తప్పకుండ నిర్వహించాలని పాఠశాల యాజ మాన్యానికి తెలియజేశారు. విద్యార్థులు డిహైడ్రేషన్, అల సట తలనొప్పి, జీర్ణ సంబంధ మల బద్ధకం, కిడ్నీ వైఫల్యం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ లేక పోవడం వంటి అరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేం దుకు చేపడు తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో రోజు ఉదయం 10:30, 12:30 గంటలకు, మధ్యాహ్నం 3:00 గంట లకు తరగతి గదిలోనే ప్రత్యేక గంట మోగించి విద్యా ర్థులకు మానవ శరీరానికి నీరు ఎంత అవసరమో దాని ప్రాముఖ్యతను తెలపాలన్నారు.

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. రొంపిచర్ల మండలం గోగుల పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మంగళ వారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్ అధికారులు నంద్యాల శైలజ, రామ కృష్ణ, కుమారి పాల్గొని బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, నష్టాలను వివరించారు. యుక్త వయసు రాకముందే బాల్య వివాహాలు చేయడం ద్వారా చిన్న వయసులో గరరే దాలిస్తే తల్లి, బిడ్డకు అనేక ఆరోగ్య సమస్యలు తెలెత్తుతాయన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల కోసం రూపొందించిన చట్టాలను వివరించారు. అనంతరం బాలికలచే బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.హను మంతరావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలికల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో విజ్ఞాన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవం ఆటల పోటీలలో నరసరావుపేట మండలంలోని కేసనపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలికలు వాలీబాల్ అండర్-17 విభాగంలో మొదటి స్థానాన్ని సాధించారని స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డైరెక్టర్ నాగోతు సబిత గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. స్కూలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతరరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

రూ 5.55 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చిలకలూరిపేట పట్టణ పోలీసులు అంతరరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను మంగళవారం నరసరావుపేట డిఎస్‌పి ఎం. హను మంతురావు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 370/2025 కింద కేసు నమోదైన భైరా సుజాత ఇంట్లో జరిగిన దొంగతనంలో వీరు నిందితులుగా ఉన్నా రన్నారు. ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన అయిదు మంది చిలకలూరిపేట పట్టణం గుర్రాల చావిడి, వేలూరు డొంకలో పాత బాలాజి సినిమా హాల్ వద్ద నూర్ హసన్, నోసద్, మిన్నా యామిన్, అబ్దుల్ గఫార్, సాహుల్ జబ్బార్‌ను ఈ నెల 15న అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతా లకు చెందిన వీరు పలు దొంగతనా లలో పలు ప్రాంతాలలో కోర్టుకు హాజరైన క్రమంలో ఏర్పడిన పరిచ యంతో ముఠాగా ఏర్పడి దొంగ తనాలకు పాల్పడుతున్నా రన్నారు. దొంగల ముఠాపై హర్యానా, రాజ స్థాన్, హిమాచల్‌ప్రదేశ్, గుజ రాత్, బీహార్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రా లలో కేసులు నమో దయ్యా యన్నారు. నిందితుల నుంచి దొంగిలించబడిన వస్తువులతో పాటు నేరానికి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసు కున్నామన్నారు. దర్యాప్తులో ముఖ్యపాత్ర వహించిన చిలకలూరిపేట అర్బన్ సిఐ పి.రమేష్, ఎస్సై హజరత్తయ్య, సిబ్బంది వై.శ్రీనివాస్, ఎస్. వేణు కుమార్, వి.హరీష్,కె. శ్రీరాములు, వి.నారాయణరావు, జి.జాన్ బాబు, కె.శివకృష్ణ, షేక్ జాన్‌బాషను, సిబ్బంది డిఎస్‌పి అభినందించారు.

ప్రకటన

నా క్లయింటు ఏనుగంటి కిషోర్ S/o వెంకట రామయ్య, డోర్ నెంబరు 9-126, కామేపల్లి గ్రామం, బ్రహ్మణపల్లి గ్రామపంచాయితీ, పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా వారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా

షెడ్యూలు: పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి, పిడుగురాళ్ళు సబ్.డి, యిలాకా కామేపల్లి శివారు, బ్రహ్మణపల్లి గ్రామ పంచాయితీకి చెందిన కామేపల్లి గ్రామ డి.నెం . 529/2A1B దాఖలా నీకు దఖలుపరచిన డోర్ నెంబరు . 9 - 126 రు, అసెస్మెంట్ నెం. 1722 గల

స్వర్ణ రెస్టారెంట్‌కు హద్దులు:
తూర్పు : వర్షవల్లి రమేష్ స్థలం హద్దు అ. 94 ల, **దక్షిణం** : రాజశేఖరుని ఆంజనేయులు స్థలం హద్దు అ. 45 అ. 3 లు, **పడమర** : రోడ్డు హద్దు అ. 103 లు, **ఉత్తరం** : గుంటూరు - మాచర్ల రోడ్డు హద్దు అ. 45 అం.3 లు

ఈ హద్దుల మధ్య స్థలము చగ. 495.23లు (లేక) 415.99 చ.మీ స్థలమున్నా సదరు స్థలములో 20 సం॥ల క్రితం చ.అ.2300 లలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు చలి. 1643 లలో నిర్మించిన ఫస్ట్ ఫ్లోర్, మరియు చ.అ. 357 లలో నిర్మించిన ఏ.సి.సి. రేకుల ఇల్లున్నా చ.అ.357 మరియు చ.అ. 538 లలో ఏ.సి.సి. రేకుల ఇల్లున్నా యిందలి సమస్త హక్కులతో సహా నీకు నేను దఖలుపరచడమైనది.

ఎగువ, షెడ్యూల్ దాఖలా ఆస్థి Regd. Gift ceed No-11024/2025 డాక్యుమెంట్కు Regd. Sale deed Nas-3272/2008, 4098/2006, 218/2001 డాక్యుమెంట్ లింక్ డాక్యుమెంట్స్ ఉన్నవి. సదరు Regd. Sale deed No - 218/2001 ఒరిజినల్ డాక్యుమెంటు పిడుగురాళ్ల టౌన్‌లో జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళు చుండగా ప్రయాణం లో జారిపోయినవి. ఎవ్వరికైనా 218/2001 డాక్యుమెంట్ దొరికిన యెడల ఈ దిగువ సంతకం లో దొరికినయెడల ఈ వారుడి అడ్రస్కు అందజేయగలరు.

ఎగువ షెడ్యూల్ ఆస్థుల మీద నా క్లయింటు అయిన ఏనుగంటి కిషోర్ S/o వెంకటరామయ్య AU SMALL FINANCE BANK LIMITED, Piduguralla Branch నందు రుణం (LOAN) పొందుచున్నారు. కావున సదరు ఆస్థిపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఏడు (7) దినములలోగా ఈ దిగువ సంతకం దారుడి అడ్రనికి లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. లేని యెడల ఎవ్వరికి ఏ విధమైన అభ్యంతరములు లేవని భావించి లోన్ పొందుట జరుగును. గడువు తరువాత ఏ విధమైన క్రైమ్లు, అభ్యంతరములు నా క్లయింటు లేదా రుణ దాతను ఏ విధముగా కూడా స్వరపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము

.

నాగ వీరాంజనేయులు కోట, న్యాయవాది
డోర్ నెం-5-6-1 2వ ఫ్లోర్,
Opposite గవర్నమెంట్ హాస్పిటల్
పల్నాడు రోడ్, నరసరావుపేట - 522601
సెల్ నెం: 94929 88811

GENERAL NOTICE
IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE : TENALI
CREDITOR I.P. NO. 69/2025

Between :
1. Vankamamidi Sudhakar
... Petitioner / Creditor
Vs
1) Oleti Nageswara Rao
2) Konda Venkata Siva Basivi Reddy
3) Oleti Bhadraiah
4) The Official Receiver Guntur
.... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 17-12-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 17-12-2025

అన్నం పిన్నారావు
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9391110646

IN THE COURT OF THE VI CIVIL JUDGE (JUNIOR DEVISION) GUNTUR
O.S 1184/2021

Between:
State Bank Of India,
Treasuru Branch, 2/14 Brodipet, Guntur.
Rep. It's Chife Manegar .... Plaintiff
And
Kakani Nagaswara Rao ... Defendant
To:
Kakani Nagaswara Rao S/o. Ramaiah,
R/o D.No. 7-131, Trunk Road, Beside
Venkateswara Hall, New Bank Colony,
Mangakagiri - 522503.

NOTICE

పై దావాలో వాది అయిన బ్యాంక్ వారి నుండి మీరు పొందిన Exepress Credit Scheme లో పొందిన ఋణం వసూలు నిమిత్తం దాఖలు చేయగా అందు మీకు పలుమార్లు కోర్టువారి నుండి నోటీసులు పంపినను తీసుకొనక కాలయపన చేయుచున్నారు. కావునా ఈ నోటిసు ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా ది. 29-12-2025కి వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం 10:30 ని॥లకు పై నెంబరు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By The Order Of The Court)

వాయిదా తేది: **29-12-2025** ఇట్లు
డి.వి.సాయినాథ్
వాది తరుపున అడ్వకేట్
సెల్ నెం. **9440181424**

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: TENALI
O.S.NO. 4/2024

Between -
Kanneganu Annapurna ....Plaintiff
Vs
1 Vajha Sesharatnam
2 Vajha Padmavathi
3 Paruchuri Mohan Krishna ... Defendants
To,
D3- PARUCHURI MOHAN KRISHNA S/o. Late PARUCHURI NARASIMHA RAO. H.No : 29-6-11/A. 1st Floor, Western Side Portion, Opp NVR Engineering College, Ithangar, Tenali Mandal, Guntur Distnct

పై నెంబరు దావాలో మీకు అనగా 3వ డిఫెండెంట్ శ్రీ కోర్టువారు నోటీసులు పంపించినను ఉద్దేశ్య పూర్వకంగా కోర్టు నోటీసులు త్రిప్పి పంపించినందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. కావున మీరు ది. 26-12-2025వ తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై హానరబుల్ కోర్టు ముందు మీరుగానీ, మీ తరఫు ప్లీడరుగారు గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

వాయిదా : 26-12-2025

యం.మాణిక్యరావు,
వాది తరఫు న్యాయవాది.
తెనాలి. ఫోన్ 9490449696

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణం, చెంచుకాలని కాపురస్తులు నల్లబోతుల శ్రీనివాసరావు తండ్రి నల్లబోతుల చిన్న వెంకటేశ్వర్లు గారి వలన సమాచారం పొంది యావన్మందికి తెలిజేయునది ఏమనగా.

నా క్లయింటు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం మరియు పట్టణం కాపురస్తులైన కాటేపల్లి ప్రభుదాసు గారి వలన శ్రీయుత సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ విక్రయం పొంది సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం. 4556/2006లో నమోదు అయిన దస్తావేజు ది. 01.12.2025వ తేదిన చెంచుకాలని నుండి సబ్ రిజిస్ట్రారు కార్యాలయమునకు బండిమీద వచ్చు చుండగా మార్గమధ్యములో ఎక్కడో జారిపోయినది. సదరు డాక్యుమెంట్లు కొరకు వెతికిననూ కనబడియుండ లేదు. కావున నాక్లయింటుకు చెందిన విక్రయ దస్తావేజు నెం. 4556/ 2006 డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి నచో నాకుగాని, నాక్లయింటు అయిన నల్లబోతుల శ్రీనివాసరావుకు గాని అందజేయవలసినదిగా కోరు చున్నాను. అందుకు భిన్నముగా ఎవరైనా వ్యవహరించి నచో అటువంటి వారిపై నాక్లయింటు చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సత్తెనపల్లిజి
తేది:16. 12. 2025

నల్లిబోయిన ఆంజనేయులు
న్యాయవాది, సత్తెనపల్లి
సెల్: 9966808056

రబీ సాగుపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - కాకుమాను

వట్టిచెరుకూరు మండలంలోని పల్లపాడు గ్రామంలో సోమవారం ఆత్మ సౌజన్యంతో రైతు లకు రబీలో పంటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. వ్యవసాయధికారి సునీత మాట్లాడుతూ మినుములు పెసర,శనగ, మొక్కజొన్న పంటల లో యాజమాన్య పద్ధతుల గురించి వివరించా రు. అపరాలలో విత్తనాశుద్ధి వలన కలిగే లాభా లు, అధిక ఎరువుల వలన నష్టాలు తెలియ చేసారు. సున్నిత దశాలలో నీటి యాజమాన్యం సరిగా చేస్తే దిగుబడులు పొంద వచ్చన్నారు. ఎడి ఏమోహన్‌రావు, డాక్టర్ ఏ. మనోజ్, కోఆర్డి నేటర్, ఏరువాక కేంద్రం, ప్రాంతీయ వ్యవ సా య పరిశోధన స్థానం, లాం, గుంటూరు,, వీ హెచ్.ఏ నాగమణి, వీ ఏ ఏ వైష్ణవి, ఎంపిఈఓ చరణ్, రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, ఫణిదం గ్రామం, డోర్.నెం.4-25, కాపురస్తులు వద్దినేని అప్పయ్య గారి కుమారుడు వద్దినేని వెంకటేశ్వర్లు గారి వలన సమాచారం పొంది యావన్మందికి తెలిజేయునది ఏమనగా.

నా క్లయింటుకు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మునిసిపాలిటి, సత్తెనపల్లి గ్రామ డి.నెం. 359-3రు య. 8.47 సెంట్లు మింజుమలె య. 0.05సెంట్లు ఖాళీ స్థలము (వాసవి నగర్ నందు) కలదు. సదరు ఆస్తిని నాక్లయింటు రామిశెట్టి చలమయ్య కుమారుడు ఆంజనేయులు గారి వద్ద నుండి ది. 19.07.1982వ తేదిన విక్రయ దస్తావేజు నెం. 3516/1982 ద్వారా రిజిష్టరు పొందియున్నారు. ది. 12.12.2025వ తేదిన నా క్లయింటు సదరు విక్రయ దస్తావేజును తీసుకొని తన స్థలమును చూసుకొనుటకు బండిమీద వెళ్ళ చుండగా మార్గమధ్యములో జారిపడిపోయినది. సదరు డాక్యుమెంట్లు కొరకు వెతికిననూ కనబడియుండలేదు. కావున నాక్లయింటుకు చెందిన విక్రయ దస్తావేజు నెం.3516/1982 డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో నాకుగాని, నాక్లయింటు అయిన వద్దినేని వెంకటేశ్వర్లు (సెల్:9912649507) కు గాని అందజేయవలసి నదిగా కోరుచున్నాను.

తేది:16-12-2025,
సత్తెనపల్లి.

సయ్యద్ అబ్దుల్ రహీం
న్యాయవాది, సత్తెనపల్లి
సెల్: 9849358005

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ఫ్యామిలీ కోర్టు జడ్జి కమ్ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.269/2024 in F.C.O.P.No.547/2023

బిట్వీన్:
యర్రంశెట్టి (పసుపులేటి) ప్రియాంక తరపున
పవర్ ఆఫ్ అటార్నీ మామిడాల వెంకటేశ్వరరావు
..పిటీషనరు/ రెస్పాండెంటు
మరియు
పసుపులేటి వెంకటేష్.....రెస్పాండెంటు/ పిటీషనరు
టు,
పసుపులేటి వెంకటేష్, తండ్రి.రామా రావు, నివాసం
డోర్ నెం.3-59,రాములవారి గుడి దగ్గర, గోరంట్ల ,
గుంటూరు రూరల్ మండలం,
గతంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా అమెరికా,
ఉతహ్ రాష్ట్రంలో, ప్రస్తుతం గోరంట్ల గ్రామం,
గుంటూరు (రూరల్ మండలం & జిల్లా)

పై నెంబరు FCOP ని Set aside చేయమని కొరుచూ పిటీషనరు ఈ నెంబరు ఐ.ఎ.దాఖలు చేసుకొనగా సదరు ఐ.ఎ.లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.03-02-2026కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:03-02-2026

కె.పట్టాభిరాముడు,
వై.హరి ప్రియా,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ బాపట్ల 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No. 1692 / 2025

బిట్వీన్:
కన్నటి శ్రీనమ్మ, భర్త. కృష్ణ, నివాస : డోర్.నెం. 14-3-149, కాలవకట్ట, నిడుబ్రోలు గ్రామం, పొన్నూరు (మం), బాపట్ల జిల్లా. ....పిటీషనరు
మరియు
నిల్ ....రెస్పాండెంటు

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు, మైనరు పిల్లలైన కన్నటి సంధ్యారాణి మరియు కన్నటి హనోక్ కుమార్‌ల యొక్క తల్లి దండ్రుల పేరుతో వున్న దిగువ షెడ్యూలు దాఖలా మొత్తము లను మైనరు పిల్లలు పొందుటకొరకు, సదరు అమౌంటును మైనరు పిల్లలయొక్క విద్యాబుద్ధులు, పోషణ వగైరాలు జరుపు టకు పిటీషనర్‌ను గార్డియన్‌గా నియమించమని పిటీషను దాఖలు చేయాగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొన వలసినదిగా కొరుచూ శ్రీ కోర్టు వారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.29-12-2025**కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై వారికి గల ఆక్షేపణలు, అభ్యంతరములు తెలుపుకొనగలరని యావ న్మందికీ తెలియజేయడమైనది.

Schedule:Item No.1: Life Insurance Policy in Life Insurance Corporation of India vide Policy No.720524611 for a sum of Rs.1,00,000/- (Rupees one lakh only) in the name of Kannati Murali

Item No.2: Life Insurance Policy in State Bank of India vide Policy No. 10613638506 for a sum of Rs.2,40,000/- (Rupees two lakhs forty thousand only) in the name of Kannati Murali

Item No.3: Life Insurance Policy in Life Insurance Corporation of India vide Policy No.731966960 for a sum of Rs.2,00,000/- (Rupees two lakhs only) in the name of Kannati Lakshmi Tirupathamma.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:**29-12-2025.**

యం. వినయ్ కృష్ణ, పిటీషనరు తరపు న్యాయవాది. సుద్దపల్లి గ్రామం, చేబ్రోలు(మం), గుంటూరు జిల్లా. సెల్ : 9666595334

వేలం ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం. 13/2021 ఇన్ ఒ.యస్.నెం. 331/2019

బిట్వీన్:
తాడిబోయిన గంగమ్మ ....డి. హెచ్. ఆర్.
మరియు
మాదాసు శాంతకుమారి వగైరా ...జె.డి.ఆర్స్

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి, జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయు టకు శ్రీ కోర్టు వారు **ది.07-01-2026**కి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు **ది.07-01-2026**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట జరుగు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. మరిన్ని వివరములకు డి.హెచ్.ఆర్. తరపు లాయరు గారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదించగలరు.

Schedule: Guntur Dt., Guntur Sub-Dt., within the limits of Guntur Municipal Corporation area, not yet town surveyed, Guntur(V), D.No.190/F an extent of Ac. 2.49 cents, out of which an extent of Ac. 0.49 cents and out of which an extent of 329.2/3 Sq. yards out of which western side an extent of 68.65 Sq. yards of site and R.C.C. Dhaba house bounded by: (Door No.7-19-160/5), **East:**Property belongs to Aruna Kumari,40.6 ft,**South:**Municipal Corporation Road,15.0ft. **West:** Property belongs to R.C.M.,40.6ft., **North:**Property belongs to Ala Veeraiah and his sons,15.6ft. Within these boundaries an extent of 68.65Sq.yards or equivalent to 57.39Sq.mtrs of site, in which R.C.C. Dhaba house with all its doors, windows, electricity consumer connection and its deposit also.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

డి.హెచ్.ఆర్.విలువ: **Rs. 25,00,000/-**
అమీనా విలువ: **Rs. 80,00,000/-**
వేలం తేది: **07-01-2026.**

పసుపులేటి శ్రీనివాస రావు, తోట శ్రీనివాస రావు,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్, కన్నా వారి తోట 5వలైను,గుంటూరు.

జనరల్ నోటీసు
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALT
CREDITOR I.P. NO. 71/2025

Between :
Jampala Nanda Sai kumar S/o Gopala Krishna, Tenali .... Petitioner/Creditor
And
1) Manne Naveen Chandra
2) Muppanene Venkata Raghavaiah
3) Official Receiver Guntur .. Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది. 30-12-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :: 30-12-2025

బేతాళ ప్రభాకర రావు
పిటిషనర్ తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం.9642337777

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన గుంటూరు సిటీ, బ్రాడీపేట కాపురస్తులు M/s.తరుణి స్పిన్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ అయిన దేసు సూర్య ప్రకాశరావు, S/o.గురునాథం వారి నుండి వివరణ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని మా క్లయింటు గుంటూరు సిటీ, ఆర్.అగ్రహారం కాపురస్తులు మరియు చేబ్రోలు గ్రామము, చేబ్రోలు(మం), గుంటూరు జిల్లా వాస్తవ్యులు M/s. శ్రీ వెంకట లక్ష్మీ నరసింహా స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్లు అగు 1) మాద్దాళి వెంకట లక్ష్మీ అన్నపూర్ణ, W/o.రామ్మోహన రావు మరియు 2)మద్దాళి వెంకట పవన్ రవికిరణ్ గార్ల నుండి క్రయము పొందుటకు విక్రయ ఖరారుపడినారు.సదరు విక్రయమునకు సంబంధించి ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల సదరు అభ్యం తరములను ఈప్రకటన వెలువడిన 15 రోజులలోపు లిఖిత పూర్వకముగా ఈ దిగువ తెలిపిన మా చిరునామాకు తెలియపరచ వలసినది. లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్థి నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింటు క్రమమైన విక్రయ దస్తావేజును వ్రాయించుకొని విక్రయమును పొందగలవాడు. గడువు కాలము పిమ్మట తెలియజేయు అభ్యంతరములకు మా క్లయింటు భాద్యుడుకాదు.

షెడ్యూలు:గుంటూరు డి॥, చేబ్రోలు సబ్.డి॥, ఇలాకా చేబ్రోలు (మ), చేబ్రోలు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన చేబ్రోలు గ్రామం తాలూకు డి.నెం.176/3, 176/4, 176/1,2 ర్లు దాఖలా మనలో నెం.1వ పార్టీ వారికి హక్కుకలిగి ఈ రోజున మనలో నెం.2వ పార్టీ వారికి విక్రయ ఖరారుపడిన అసెస్మెంటు నెం.2801రు, డోరు.నెం.176/4రు గల ఆస్థికి **హద్దులు.తూర్పు:**సర్కారు డొంకహద్దు, **దక్షిణం:**శేషసాయి స్పిన్నింగ్ మిల్లు ప్రైవేట్ వారి భూమి హద్దు, **పడమర:** భవనం అంజిరెడ్డి గారు వగైరాల భూమి హద్దు, **ఉత్తరం:**నూకల లక్ష్మీ కుమారి గారి భూమిహద్దు.ఈ హద్దుల మధ్య య.5-35.1/2 సెంట్లు లేక చ॥గ॥25918.2లు లేక చ॥మీ॥21670.20 ర్లు స్థలము అందలి ఇప్పుడు ఉండియున్న 15 అడుగులు ఎత్తున గల రేకుల మిల్లు, ఆర్.సి.సి. శ్లాబ్, ఎ.సి.సి.గల కట్టుబడులు, క్వోటర్స్, సదరు ఆస్థికి సంబందించిన నెం.జి.యన్.టి 762రు గల కరెంటు కనెక్షన్స్, యావత్తు కరెంటు ఫిట్టిం గులు, బోర్డు, మోటార్లు వగైరా యావద్విశిష్ట ములతోసహా.

ఆత్మకూరి సాయి రోహిత్, న్యాయవాది
డోర్.నెం.25-18-78/2బి, సంపత్‌నగర్, శివాలయం దగ్గర, 2వ లైను, పార్వతీపురం, గుంటూరు.



ఎపిఐఐసి భూముల్లో అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

బోయపాలెంలోని ఎంపిఐఐసి భూముల్లో గుర్తు తెలియన వ్యక్తులు అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఇది తెలిసిన ఎపిఐఐసి అధికారులు తహశీల్దార్ విజయశ్రీకి ఫిర్యాదు చేయడంతో ఆమె మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. త్వకాలు జరిగిన ప్రదేశంలో ఎవరు లేకపోవటంతో వెనుదిరిగారు. ఆక్రమ తవ్వకాలు జరిగినట్లు గుర్తించామని, చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ చెప్పారు.

ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

ప్రజాశక్తి - రెంటచింతల

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష విధానంలో బోర్డు మార్పులు చేసినట్లు సాగరమాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషారాజ్ తెలిపారు. గత విధానం ప్రకారం ఆంగ్లం 100 మార్కులకు, లాంగ్వేజ్ 100, గణితం -ఎ 75, గణితం-బీ 75, ఫిజిక్స్ 60, కెమిస్ట్రీ 60, బోటనీ 60, జువాలజీ 60 మార్కులకు ఉండేదని పేర్కొన్నారు. నూతన విధానంలో ఆంగ్లం 100 మార్కులకు, లాంగ్వేజ్ 100, గణితం 100, ఫిజిక్స్ 85, కెమిస్ట్రీ 85, బోటనీ జువాలజీ కలిపి 85 మార్కులకు పరీక్షలుండేలా మార్పులు చేశారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు.



యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దాచేపల్లి

పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను స్థానిక మండల విద్యవనరుల కేంద్రంలో ఎంఇఒ-2 పినాకపాణి మంగళవారం ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఈ స్టడీ మెటీరియల్‌ను రూపొందించారని, మంచి మార్కుల సాధనకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు.

రెజ్లింగ్ అంతర విశ్వవిద్యాలయ పోటీలకు 'ధనలక్ష్మి' విద్యార్థి

ప్రజాశక్తి-ఈపూరు



అంతర విశ్వవిద్యాలయ రెజ్లింగ్ పోటీలకు మండలంలోని ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి నందిగం విజయకుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు మంగళవారం తెలిపారు. ఈనెల 15వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గుంటూరు డిఎస్ఎ స్టేడియంలో జరిగిన అంతర కళాశాల రెజ్లింగ్ 72 కేజీల విభాగంలో విజయ కుమార్ బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. జనవరి 5 నుండి 9 వరకు చండీగఢ్ యూనివర్సిటీ మొహాలీలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ రెజ్లింగ్ పోటీల్లో విజయ కుమార్ పాల్గొంటారని చెప్పారు. విజయకుమార్‌ను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఆర్.సాయిప్రసాద్, ఎం.దాసు అభినందించారు.

4న ర్యాలీ, బహిరంగ సభకు కార్మికులు తరలిరావాలి



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖలో ఈనెల 31 నుండి జరిగే సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా 4వ తేదీన జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభకు అన్ని రంగాల కార్మికులు తరలిరావాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశాలు ఆరోగ్య సేవలు అందిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ ఆరోగ్య సంబంధిత సేవలు అందిస్తూ గర్భిణులకు సలహాలు సూచనలు, ప్రసవానంతర పరిశీలన, అనుబంధ పోషకాహారం, పారిశుధ్యం ప్రభుత్వం అందించే ఇతర సేవలను సమర్థవంతంగా అందిస్తున్నారని చెప్పారు. ఇంత చేస్తున్న ఆశాలు చాలీచాలని వేతనంతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కనీస వేతనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించారని విమర్శించారు. పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరిచుకోవాలని చెప్పారు. ఆశ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.శివకుమారి మాట్లాడుతూ ఆశాల సేవలను గుర్తించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సత్యవతి, కార్యదర్శిగా నీరజకుమారి, కోశాధికారిగా ఎం.ధనలక్ష్మి, సభ్యులుగా కె.ధనలక్ష్మి బేబీ జాన్ ఎన్నికయ్యారు.



ప్రజాశక్తి-సత్తెనపల్లి

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు అవ్వారు ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. పట్టణంలో వాడవాడల సిఐటియు జెండాలను మంగళవారం ఆవిష్కరించారు. మన గ్రోమోర్ సెంటర్, గార్లపాడు బస్టాండ్ సెంటర్లలో అవార్ ప్రసాద్‌రావు జెండాలను ఆవిష్కరించగా మార్కెట్ యార్డులో సిఐటియు సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ జె.రాజకుమార్, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ ఆవిష్కరించారు ప్రసాద్ రావు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికులకు పనిభారాన్ని మరింతగా పెంచుతున్నారని, ఈ విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు డి.విమల, పి.నరసింహారావు, జి.ఏడుకొండలు, మరియదాసు, అంకమ్మరావు, ఎస్.హరిబాబు, సుబ్బారావు, ఆర్.కొండలు, సర్వేశ్వరరావు, దొరబాబు, డేవిడ్, ప్రభుదాస్, ఎం.సత్యవతి, దుర్గ, సిహెచ్.సునీత పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

సిఐటియు జెండాను మండలంలోని మాదల గ్రామంలో ఆవిష్కరించారు. భవన నిర్మాణ, ఆటో కార్మిక సంఘాల నాయకులు వై.సుబ్బారావు, డి.చిన్నారావు, సిహెచ్.వెంకట్రావు, శంకర్, రాయుడు, మల్లికార్జున, పి.మరియదాస్, డి.రవి, నారాయణ, రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద సివిల్ సప్లయిస్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను నాయకులు ఎస్.వెంకటకృష్ణ ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఎం.నాగేశ్వరరావు, టి.వెంకయ్య, వి.శేషారావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, ఎస్.రాజా, పాల్గొన్నారు.

ప్రమాదాల హాట్‌స్పాట్‌గా పిడుగురాళ్ల : ఎస్పీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పల్నాడు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో పిడుగురాళ్ల హాట్‌స్పాట్‌గా ఉందని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. మొదటి 10 స్థానాల్లో పిడుగురాళ్ల ఉండడంతోపాటు గతంకంటే ప్రమాదాల సంఖ్య పెరిగిందని చెప్పారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు పట్టణంలో సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ వ్యవస్థ మాత్రమే కాకుండా ఆర్ అండ్ బి, మున్సిపల్ వ్యవస్థలు కూడా కలిసివస్తే సమస్య తీరుతుందని చెప్పారు. చోరీల నివారణకు కృషి చేస్తున్నామని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రికవరీ 3 శాతం తగ్గిందని తెలిపారు. గంజాయి వినియోగంపై ప్రజలకు మరియు విద్యార్థులుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా అంశంలో భాదితులకు ఎఫ్ఐఆర్ వెంటనే వాట్స్‌ప్ ద్వారా వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను రూపుమాపేందుకు ప్రణాళికలు రూపొందించామని, పల్లె నిద్ర కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఏదైనా ఇబ్బంది కలిగితే 112 నంబర్‌కు ఫోన్‌చేస్తే పోలీస్ వ్యవస్థ వెంటనే అందుబాటులోకి వస్తుందన్నారు. పట్టణంలో చాలా ప్రాంతాల్లో సిసి కెమెరాలు పనిచేయడం లేదని, త్వరలోనే వాటిని సరిచేస్తామని ఎస్పీ చెప్పారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సెయింట్ ఆన్స్ విద్యార్థి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి మత్తే భూపేంద్ర కుమార్ ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత తెలిపారు. అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 12, 13, 14 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జరగగా భూపేంద్ర కుమార్ ప్రతిభ చూపాడని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ పట్టణంలో జనవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు భూపేంద్రకుమార్ ప్రాతినిధ్యం వహించనున్నాడని చెప్పారు. భూపేంద్ర కుమార్‌ను రాష్ట్ర సాఫ్ట్‌బాల్ ఆర్గనైజేర్ సెక్రెటరీ పి.నరసింహారెడ్డి, గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ సెక్రెటరీ పి.సామంతరెడ్డి, ప్రెసిడెంట్ వంశీకృష్ణారెడ్డి, ట్రెజరర్ జనార్దన్‌రావు, సిస్టర్ శ్వేత. పిఇటి కుమార్, సంతోష్, వెంకట్, శౌరి రాజు, వీనేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ప్రతాప్, మధురవాణి, అనూష, వర్జిని కుమారి, శ్రీదేవి, సబితా, మెర్సీ రోస్ అభినందించారు.

21 నుండి మూడ్రోజులపాటు పల్స్‌పోలియో

ప్రజాశక్తి - దుర్గి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 21 నుంచి మూడ్రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమం, ఏర్పాట్లపై మండలస్థాయి అధికారులు, వైద్యులు మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ముటుకూరు, దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలు 4,637 మంది ఉన్నట్లు సర్వేద్వారా తెలిసిందని, మండలంలో 34 పోలింగ్ కేంద్రాలు (దుర్గి 17, ముటుకూరు17) ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో ఒకటి అడిగొప్పుల శ్రీలక్ష్మి అమ్మ వారి గుడి దగ్గర ప్రత్యేకంగా ఒక పోలియో కేంద్రం నడుస్తుందని చెప్పారు. తొలి రోజు దాదాపు 95 శాతం పల్స్ పోలియో వ్యాక్సిన్ పూర్తి చేయాలని, మిగిలిన రెండు రోజులు ఇంటింటికీ తిరిగి 100 శాతం పూర్తి చేయాలిలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఏవో శివ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, డాక్టర్లు భానుప్రకాష్, సుదర్శన్, సిహెచ్ఒ కల్పన, మెడికల్ హెచ్ఈ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగేంద్రం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి : పల్స్ పోలియోపై స్థానిక పిహెచ్‌సిలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ రమ్య, డాక్టర్ కె.లక్ష్మి మౌనిక, గాదెవారిపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.విజయ్ నాయక్‌తో తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ చర్చించారు. అన్ని గ్రామాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 5785 మంది ఉన్నారని, వారందరికీ చుక్కలు వేయాలని



అన్నారు. సమావేశలో డిప్యూటీ ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, ఎంఇఒ రవికుమార్, ఎలక్ట్రికల్ జేఈ సిద్దేశ్వరరావు, ఐసిడిఎస్ అంగనవాడి కార్యకర్తలు కె.శకుంతల, కె.సైదమ్మ, హెల్త్ సూపెర్వైజర్ కె.మల్లయ్య, రసూల్, మస్తాన్‌వలి, ఎం.లాలునాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల : పిల్లలకు వేయించే రెండు చుక్కల పోలియో మందు వారి జీవితాలకు రక్షణగా నిలబడుతుందని పిహెచ్‌సి వైద్యులు ఎన్.కృష్ణారెడ్డి అన్నారు. పల్స్ పోలియోపై సమీక్షలో ఆయన మాట్లాడుతూ మండలంలో 22 కేంద్రాలతో పాటు రెండు మొబైల్ టీంల ద్వారా చుక్కల వేస్తామన్నారు. బస్టాప్‌లో కూడా చుక్కలు వేస్తామన్నారు. సమావేశంలో సూపర్వైజర్ కోటేశ్వరరావు, హెల్త్ విజిటర్ లక్ష్మిప్రసన్న, ఎఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి



ప్రజాశక్తి- తాడేపల్లి

రైతుల నుండి ధాన్యం 75 కిలోలు బస్తా రూ . 1792 లకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి గ్రామంలో రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారస్తులకు 75 కిలోలు బస్తా రు 1400 రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఖరీఫ్ సీజన్ లో ఆగస్టు నెలలో కురిసిన వర్షాలు, రెండు తుపానుల ప్రభావం వలన, రెండుసార్లు వెదసాగు పరిస్థితి ఏర్పడిందన్నారు. విత్తనాల నాటిన దగ్గర నుండి ఎన్నో కష్టా నష్టలను ఎదుర్కొని పంటలు పండిస్తే, తుపాన్ ప్రభావం వలన 40 బస్తాలు పండాల్సిన పంట 25 నుండి 30 బస్తాల లోపే దిగుబడి వచ్చిందని చెప్పారు. దీనివలన పది బస్తాలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆకాశం మేఘావృతం అవ్వటం, వరి కోతలకు యంత్రాల ఖర్చు అదనంగా రూ.నాలుగు వేలు అయ్యిందన్నారు. రైతుకు దిగుబడి తగ్గటం, యంత్రాల ఖర్చు పెరగటం, మద్దతు ధర రాక రూ.1400లకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో కౌలు రైతులు అన్నదాత సుఖీభవ నిధులు రాక, మరొక పక్కన పండించిన పంటలకు మద్దతు ధర రాక పలు కష్టాలు అనుభవిస్తున్నారు అని చెప్పారు. పంట పండించిన బస్తాకు మద్దతు ధర రూ 17 92 రూపాయలకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించగా, అధికారులు తేమశాతం 17శాతం మించి ఉందని తిరస్కరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఆసరా చేసుకొని ప్రైవేటు వ్యాపారస్తులు బస్తా రూ 1300 రూ నుండి రూ 1400 లోపే రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీనివలన రైతులు రూ.15 వేలు నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తేమశాతం ఆంక్షలు సడలించి ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర 75 కిలోల బస్తా రూ.1792లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజధాని రైతు సంఘం అధ్యక్షులు కే ఈశ్వర్ రెడ్డి, పెద్ది శెట్టి వీరాస్వామి,తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, బాకీ రెడ్డి, గాంధీ, ఈ రామారావు, బాల యేసు, చిన్న బసవయ్య, ఎస్ కోటేశ్వరరావు, జొన్నల నాగిరెడ్డి,పి శ్రీనివాస నాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

పేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి- తాడేపల్లి

కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రాజధానులు పేదలకు2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం రవి డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. మంగళవారం రాజధాని ముఖ ద్వారమైన ఉండవల్లి బాపనయ్య నగర్ ఇళ్ల స్థలాల బాధితులతో సమావేశం లో రవి మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర సందరరేగా సీతానగరం వద్ద మంత్రి లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో 20వేల మందికి స్థలాలు, పట్టాలు ఇస్తామని ఆవిష్కరించిన శిలాఫలకం సాక్షిగా, పేదలందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 17వ తేదీన మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద వేలాది మంది పేదలు



తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ దరఖాస్తులు అధికారుల కు అందజేసిన విషయాన్ని ఈ సందరరేగా గుర్తు చేశారు. అధికారులకు పేదలు అర్జీలు అందజేసి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు అధికారులుఎంక్వయిరీ కూడా ఎందుకు చేయటం లేదని రవి ప్రశ్నించారు. అధికారులు వెంటనే ఎంక్వయిరీ ప్రారంభించాలని ఇళ్ల స్థలాల లబ్ధిదారుల లిస్టును ప్రకటించాలని రవి కోరారు. కూటమిప్రభుత్వం అర్హులైన పేదలకు పట్నాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. టిట్కో ఇల్లు ఇస్తామని అధికారులు చెబుతున్నారని అవైనా ఎప్పుడు ఇస్తారు ?ఎక్కడ ఇస్తారు? అనే స్పష్టత లేదన్నారు. టిడ్కో ఇళ్లకన్నా, ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇవ్వాలని పేదల కోరుకుంటున్నారని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి ఇళ్ల స్థలాల అర్జీలను ఎంక్వయిరీ చేసి ఇళ్ల స్థలాలు కోరుతున్న లబ్ధిదారుల లిస్టును ప్రకటించాలని కోరారు. సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు టి బక్కిరెడ్డి లు మాట్లాడుతూ డిసెంబర్ 22వ తేదీన ఉండవల్లి సెంటర్లోని సచివాలయం వద్ద ఇళ్ల స్థలాలు కావలసిన పేదలతో అర్జీలు అందజేస్తామని, ఇళ్ల స్థలాలు కావాల్సిన పేదలందరూ సచివాలయం వద్దకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సైకం రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖ పట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు కోరారు. మంగళవారం తుళ్లూరులో పారిశుధ్య కార్మికుల నుద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ, మహాసభల ముగింపు సందర్భంగా జనవరి 4వ తేదీన విశాఖలో లక్షలాది మందితో కార్మిక ర్యాలీ జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీలోరాజధాని లోని వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లక్ష్మణరావు కోరారు.ే ంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరి తాళ్లుగా మారుతాయని అన్నారు. లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు రక్షణ కరువుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఈ కోడ్ల వలన కార్మికులు కట్టు బానిసలుగా మారతారని అన్నారు. కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను పాలకులు కాలరాయాలనిచూస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని లక్ష్మణరావు హెచ్చరించారు. సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు ఎం రవి మాట్లాడుతూ, రాజధానిలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు.కార్మికులపై పని భారం పెరిగి అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ఏజెన్సీ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, రక్షణ పరికరాలు, ఐడి కార్డ్, చెప్పులు, సబ్బులు నూనెలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు కుంభ గోపిరాజు, వి బుజ్జి, ఎన్ వీర లంకమ్మ, ఎం మేరీ, వీర్లంక,రాజు, ఎన్ కోటేశ్వరరావు, రజిని తదితరులు పాల్గొన్నారు.

. ప్రజాశక్తి- తాడేపల్లి

కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే మహాసభలను జయప్రదానికి మున్సిపల్ కార్మికులు అందరూ



తుళ్లూరులో మాట్లాడుతున్న బి లక్ష్మణరావు, ఎం.రవి



పెదకాకానిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎన్.శివాజి తదితరులు

తరలిరావాలని సిఐటియు తాడేపల్లి నాయకులు బూరగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని మున్సిపల్ కార్మికుల మచ్చర్ పాయింట్ల వద్ద ఆయన మున్సిపల్ కార్మికుల గ్రూపు సమావేశంలో మాట్లాడారు. మహాసభల్లో జనవరి 4వ తేదీన జరిగే బహిరంగ సభకు తాడేపల్లి పట్టణంలోని కార్మికులందరూ కూడా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మేరీ, సతీష్, కామాక్షి, లక్ష్మీ, సంతోషం, అనూష,సువార్త, శివమ్మ, రాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ వద్ద చల్లో విశాఖపట్నం బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందరరేగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు 18వఅఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని,జనవరి 4 వ తేదీన విశాఖపట్నంలో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో కార్మికులు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు కొల్లి కొండ ఏడుకొండలు సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్,బి. బాబురావు,కె. సత్యనారాయణ, షేక్.ఇస్మాయిల్,డి.వెంకట్ రెడ్డి,టి. రామయ్య,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - తాడికొండ

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు మండల అధ్యక్షులు యడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు అన్నారు.ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జెండా ఆవిష్కరణలో రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు,నూతక్కి వీరయ్య అంగన్వాడి, ఆశ ,ఆటో వర్కర్లు పాల్గొన్నారు..





పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాలు

ప్రజాశక్తి - తెనాలి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన పాఠశాలలలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ జె రామ అప్పలనాయుడు మంగళవారం తెలిపారు. ఈనెల 16 నుంచి 20 తేది వరకు, అలాగే 22 నుంచి 24 తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. 16, 17 తేదీలలో మారిసు పేట ఎన్ సి ఆర్ ఎం హై స్కూల్, ఐతానగర్ ఎన్ ఎస్ ఎస్ ఎం హై స్కూల్, 18, 19 తేదీలలో చెంచుపేట కె ఎస్ ఎం హై స్కూల్, కొత్తపేట రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, 20, 22న కొత్తపేట డి ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, సుల్తానాబాద్ సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 23, 24న గంగానమ్మపేట టీఎస్ ఆర్ ఎం హైస్కూల్, సుల్తానాబాద్ భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు గమనించి పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని కోరారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయంలో నిర్దేశిత ప్రమాణాల మేరకు క్యూరింగ్ జరిగేలా ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిసి రోడ్లు, డ్రైన్లను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేస్తున్నామని, వాటిని సరిగా క్యూరింగ్ చేయకుంటే ప్రజాధనం వృధా అవుతుందన్నారు. కావున నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యమైన మెటీరియల్ ఉపయోగించేలా చూడాలన్నారు. నూతన రోడ్ల ప్రతిపాదనలలో డ్రైన్ టూ డ్రైన్ ఉండేలా చూడాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ అనంతరం సదరు కాంట్రాక్టర్రే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని స్పష్టం చేశారు. త్రాగునీటి సరఫరాపై సమీక్షించి, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దష్టి సారించాలని, ఫిర్యాదులు అందితే డిఈఈలు నేరుగా ప్రత్యక్ష పరిశీలన చేసి పరిష్కారం చేయాలన్నారు. నగరంలో నూతనంగా నిర్మాణం చేయనున్న రిజర్వాయర్లు, యూపిహెచ్‌లకు ఈనెల 21న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేస్తారని, అందుకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు.సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణుగోపాల్, అసిస్టెంట్ ఎగ్జామినర్ తిరుపతయ్య పాల్గొన్నారు.

వివిఐటియు విద్యార్థులకు క్యూఎన్ఎక్స్ సాంకేతికతపై శిక్షణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి సాంకేతిక విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రముఖ బహుళజాతీయ సంస్థ బ్లాక్ బెర్రీ విభాగం క్యూఎన్ఎక్స్ మరియు పై స్వేర్ టెక్నాలజీపై వివిఐటియూ విద్యార్థులకు శిక్షణ అందించేందుకు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివిఐటియూ ప్రొ-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా క్యూఎన్ఎక్స్ డైరెక్టర్ వీర్ బీ.డి.సీనియర్ ఇంజనీర్ మేనేజర్ రామ్, సుధీర్, ప్రోగ్రాం డైరెక్టర్ దశరథ్ వివిఐటియూను సందర్శించి విద్యార్థులకు క్యూఎన్ఎక్స్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ , నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూఎన్ఎక్స్ డైరెక్టర్ వీర్ బి.డి మాట్లాడుతూ ఎమ్ఎ బెడెడ్ సాఫ్ట్వేర్ నైపుణ్యాభివృద్ధి కొరకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని విద్యార్థులకు పూర్తిస్థాయిలో పరిశ్రమ అనుబంధ శిక్షణను క్యూఎన్ఎక్స్ అందిస్తుందని తెలిపారు. క్యూఎన్ఎక్స్ టెక్నాలజీ ద్వారా ఆటోమెషిన్, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం యూనివర్సిటీలో క్యూఎన్ఎక్స్ టెక్నాలజీ ల్యాబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డా.కె.గిరిబాబు, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ.వెంకటేష్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎమ్.వై.భానుమూర్తి, ప్రోగ్రామ్ కోర్డినేటర్ కె.రవికుమార్ ,అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి

యుటిఎఫ్ సత్తెనపల్లి మండల శాఖ కార్యవర్గ సమా వేశం మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్య క్షులుగా పాలెపోగు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా నంబుల విష్ణు, గౌరవ అధ్యక్షు లుగా శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగా పుప్పాల వెంక టేశ్వర్లు, మహిళా సహాధ్యక్షులుగా శివ లక్ష్మి, ఆర్థిక కార్యదర్శిగా శేషిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్స్‌గా భద్రయ్య, సలీం, కంచేటి అనురాధ, వాసవి కన్యకా, నీలి పద్మావతి, ఆనందరావు, బాలశౌరి రెడ్డి, పి.వి. కోటేశ్వరరావు, రాంబాబు, మండల కార్యదర్సులుగా అన్వరుల్లా, నాగరాజు, సురేష్, జాఫర్ ఆలి, రాంప్రసాద్, ప్రేమ్‌కుమార్, రవిచంద్ర, అనూష, లాలియా నాయక్, ధనలక్ష్మి, బుడే సాహెబ్ ఎన్నికయ్యారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాసీం పీరా, జిల్లా ప్రధాన కార్యదర్శి, మోహన రావు మహిళా సహాధ్యక్షు రాలు భాగేశ్వరి దేవి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కిషోర్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ లింగయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కిషోర్ కుమార్ పర్యవేక్షించారు.

మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్-2025 ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - వినుకొండ

శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ - 2025 ప్రతిభా పరీక్షను ఎం.కె.ఆర్ అండ్ కే.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు గీతమ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ యం. కోటిరెడ్డి తెలిపారు. 3 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3వ నుంచి 5వ తరగతి విద్యా ర్థులకు కాలువ కట్టపై ఉన్న గీతమ్స్ బ్లూమ్స్ పాఠశాల లో, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు సిద్ధార్థ నగర్‌లోని గీతమ్స్ హై స్కూల్‌లో ఈ ప్రతిభా పరీక్ష నిర్వహిస్తారని చెప్పారు. మొద టి, రెండు, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి, మెమొంటోస్, నాలుగు, ఐదవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇస్తారని తెలిపారు. విద్యార్థులు తమ పేర్లను పాఠశాలో నమోదు చేసుకోవచ్చున్నారు. వివరాలకు సెల్ - 99857 40950, 63044 91025 నెంబర్లలోసంప్రదించవచ్చునన్నారు.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శిక్షణ

ప్రజాశక్తి-ఈపూరు

రాష్ట్రస్థాయి జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో ఖో-ఖో పోటీలలో పాల్గొనే జట్లకు బొగ్గరం జడ్పీహెచ్‌ఎస్‌లో మూడు రోజులపాటు పిడి మద్దం వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనగ రామారావు తెలిపారు. మంగళవారంఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం 19, 20, 21వ తేదిలలో ప్రకాశం జిల్లా జె. పంగులూరు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జూనియర్స్ పాల్గొంటారనీ, ఈ నెల 24, 25, 26వ తేదిలలో కృష్ణా జిల్లా గుడివాడలో జరి గే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో సీనియర్స్ పాల్గొంటారన్నారు.



గులాబీ తోటను పరిశీలిస్తున్న అధికారులు

రైతులకు బహుళ పంటలు వరం

ప్రజాశక్తి - యడ్లపాడు

రైతులకు బహుళ పంటలు వరం అని జిల్లా యాంకర్ మధుమోహన్ బాబు అన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (ఐసీఆర్ పీలు,) ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్(ఎఫ్ఎంటి), డిస్ట్రిక్ట్ మోడల్ మేకింగ్ ట్రైనర్స్ (డియంయం టీ) బృందాలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 2వరోజు క్షేత్ర సందర్శనలో నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, డివిజన్ల సిబ్బందికి హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమానికి స్టేట్ కార్యాలయం నుంచి ముఖ్యఅతిథిగా జిల్లా యాంకర్ మధు మోహన్ బాబు హాజరయ్యారు. రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట డివిజన్‌లోని ఎడ్లపాడు మండలం చెంగిస్ ఖాన్ పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు సిహెచ్ శ్రీనివాసరావు, మునగ, కనకాంబరం, బొప్పాయి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. మధు మోహన్ బాబు మాట్లాడుతూ రసాయన లేకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో మూడెకరాల 50 సెంట్లలో మునగా, బొప్పాయి, గులాబి, కనకాంబరం, ప్రధాన పంటలతో పాటు అంతర పంటలుగా చామంతి, ఆకుకూరలు, చిక్కుడు టమాట, కాకర, సొర, 50 సెంట్లు భూమిలో 5 లేయర్ మోడల్‌లో మామిడి, ఉసిరి, సపోట, నిమ్మ, అరటి పంటలను సాగు చేసి రైతు సాధించాడని అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న పలు రకాల ఉత్పత్తులను వలన నెలకు రూ. 45 వేల ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీనివాసరావు తెలిపారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి మాట్లాడుతూ రసాయనకి ఎరువులను వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగు చేస్తే భూమి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ద్రవజీవామృతం, కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం తయారు చేసి సిబ్బందికి చూపించి వాటి వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఎడ్లపాడు మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, విఏఏ జోత్స్న, అడిషనల్ డిపిఎం మేనేజర్ అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, ఎన్ఎఫ్ఏలు సైదయ్య, అప్పలరాజు, నందకుమార్, సౌజన్య, మేరీ,మాస్టర్ ట్రైనర్స్, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, నాగార్జున సాగర్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బ్రహ్మనందం తండాలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరంలో కళాశాల నుంచిఎంపికైన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజమూర్తి మాట్లాడుతూ, ఎంపికైన 50మంది వాలంటీర్లు గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పని చేయడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ మొహమ్మద్ బాష మాట్లాడుతూ గ్రామస్తుల సంపూర్ణ సహకారం వల్ల శిబిరం విజయవంతమైందని పేర్కొన్నారు. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నయీమ్‌బాను మాట్లాడుతూ, సమాజ సేవ ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రూపు దిద్దుకుంటారని, ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఆ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తండా ప్రజలు, పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తూ, ఈ శిబిరం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. కార్యక్రమంలో పశు వేముల పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, బ్రహ్మనందపురం మాజీసర్పంచ్ పాండు నాయక్, మల్లీ నాయక్, ఏటిపి విజయ్‌కుమార్ డిప్యూటీ వార్డెన్ సతీష్ కుమార్ సీనియర్ అధ్యాపకులు బ్రహ్మనందపురం తండా వాసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ దివ్యతేజ మూర్తి



స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రేరణ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు బుయ్యన్న ప్రగడ పార్థ సారథి, కళ్యాణ చక్రవర్తి వారి ఆర్థిక సాయంతో మంగళవారం జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 300 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సుమారు రూ.30 వేల విలువ గల పరీక్ష స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం పట్ల పాఠశాలల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యా యులు వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని ఉషారాణి, డాక్టర్ కొండవీటి రామకోటయ్య డాక్టర్ గోలి ద్రాక్షాయని, రోటరీ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, ప్రేరణ ఫౌం డేషన్ సభ్యులు జె.వి. కె.ఎస్ ప్రసాద్ మాస్టర్, జాగతి మహిళా మండలి సభ్యులు కల్పనా దేవి, నిమ్మ గడ్డ సురేఖ మాట్లాడుతూ విద్యార్థులం పోషక విలువలు కలిగిన ఆహా రాన్ని తీసుకోవాలని అభిలషించారు. కార్య క్రమంలో ఉపా ధ్యాయులు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్‌కుమార్, తదితరులు

జట్టు విజయానికి జయప్రకాష్ కృషి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పల్నాడు జిల్లా పురుషుల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిందని, ఈ విజయంలో తమ కళాశాల విద్యార్థి ఏ.జయ ప్రకాష్ ప్రతిభ చాటి జట్టు విజయంలో విశేష కృషి చేశాడని వశిష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం.నరేష్‌కుమార్ తెలిపారు. నరసరావుపేట పట్ట ణం రెడ్డి నగర్‌లోని కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్‌కుమార్ మాట్లాడుతూ పెదకూరపాడు జి.ఆర్.సి.ఆర్.కె శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో తమ విద్యార్థి జయప్రకాష్ ప్రతిభ చాటి ఈ నెల 26 నుంచి 28 వరకు కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామంలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వశిష్ట కళాశాల వేదిక కానుందని నరేష్ కుమార్ ప్రకటించారు. కళాశాల చైర్మన్లు మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావు, ఎన్.శ్రీకాంత్, బి. మదన రాజారావు, ప్రిన్సిపల్ శివ నాగేశ్వరరావు, కళాశాల పిడి వై. సురేష్, అధ్యాపక సిబ్బంది జయప్రకాష్‌ను అభినందిం చారు.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

14 మంది వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాల (అటానమస్)లో మంగళవారం ప్రఖ్యాత స్పార్క్ ఎడెక్స్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 14 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. సంస్థ ప్రతినిధులు పి. హనుమంతరావు, ఎం.అభిరామ్ గుప్తా, కె.జాహ్నవి కళాశాలలో డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న 150 మంది విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, హెచ్.ఆర్ రౌండ్స్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చాటిన 14 మందిని ఇంగ్లీష్ కమ్యూనికేటివ్ ట్రైనర్ ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ ఆర్.శ్రీనివాసరావు చైర్మన్ కె.రామ కోటేశ్వరరావు, డైరెక్టర్స్ ఓ.నాగేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, ఎస్.సురేష్ బాబు, పి. కృష్ణారావు, ఇ. క్రిష్ణ కిషోర్, అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం వచ్చిన 18నెలల కాలంలోనే సత్తెన పల్లి నియోజకవర్గంలో 555మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 5 లక్షల 24 వేల 142లు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక లో ముఖ్య మంత్రి సహాయ నిధి. చెక్కులు మంగళవారం పంపిణీ చేశారు.సత్తెనపల్లి నియోజకవర్గంలోని 46మంది లబ్ధిదారులకు32,41,297రూపాయలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సొంత గ్రామాల్లోనే ప్లాట్లు కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన అమరావతి రైతులకు సొంత గ్రామాల్లోనే ప్లాట్లు కేటాయించాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలో సోమవారం ఈ-లాటరీ పద్ధతిలో జరిగిన ప్లాట్ల కేటాయింపుపై రైతులు నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికారులు రైతులు కోరుతున్న విధంగా వారి సొంత గ్రామాల్లోనే ప్లాట్లు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వివాదాస్పదంగా ఉన్న భూముల్లో గతంలో ప్లాట్లు కేటాయించారని, రిజిస్ట్రేషన్ చేయించుకునే సందర్భంగా సమస్యలు తలెత్తడంతో ఈ - లాటరీ ద్వారా మరల కొత్త ప్లాట్లు కేటాయిస్తామని చెప్పి ఇతర గ్రామాల్లో కేటాయించడం సరికాదన్నందుకు.. ప్లాట్లు కావలిస్తే ఉండండి లేకపోతే వెళ్లిపొండంటూ రైతులను అవమానించే విధంగా అధికారులు మాట్లాడటం సరికాన్నారు. గ్రామకంఠాలు, జరీబు భూముల సమస్య పరిష్కారం కాక రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగిపోయేదాకా తిరిగి తిరిగి విసిగి వేసారి పోయి ఉన్నారని రవి అన్నారు. విషయంలో అధికారులు వెంటనే స్పందించి రైతులు కోరుతున్న విధంగా ప్లాట్లు కేటాయింపు చేయాలని రవి కోరారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్

పార్క్ పనులకు కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ ప్రాంతంలో ఫైకస్ పార్క్ పనులను మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు మంగళవారం పరిశీలించారు. వార్డుల పర్యటనలో భాగంగా ఆయన తొలుత అమరావతి ప్లాట్స్‌లోని ఉడా కాలనీలో మున్సిపల్ ప్రాంగణంలో సేంద్రియ విధానంలో కూరగాయల సాగును పరిశీలించారు. అనంతరం ఒకటవ వార్డులోని ఫైకస్ పార్కులో జరుగుతున్న అబివృద్ధి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. పలువురు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



లబ్ధిదారులతో డిబిఆర్సి బృందం

వేస్ట్ పికర్స్‌కు బల్ల రిక్షాల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ శివారు ప్రాంతం ఎడ్ల లింగయ్య కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్ క్మ్రకు ప్రత్యామ్నాయ జీవనోపాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. రిసోర్స్ సెంటర్ ప్రతినిధి కె రజిని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారి ఎం.యేసుబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ ఉపాధిపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. జిల్లా కోఆర్డినేటర్ చిన్నప్ప వారి స్థితిగతులను, వారి దినచర్యను తెలుసుకున్నారు. అనంతరం డిబిఆర్సి ఆధ్వర్యంలో నలుగురికి బల్ల రిక్షాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎంఒ విజయకుమారి, సిఐలు భబిత, సరోజ, సత్యవతి, ప్రవీణ్ కుమార్, బాలమురళి కృష్ణ, రహీమున్నీసా, మహిళా సంరక్షణ కార్యదర్శి హిమబిందు, ఏఎన్ఎం సోని, అంగన్వాడీలు కమల, సునీత పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేసిన వరప్రసాద్, సిఐ శ్రీనివాసులు

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కలిగి ఉండాలని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు దాతల సహకారంతో జన చైతన్య సమితి చేస్తున్న సేవలు మరువ లేనివని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఉద్ధిబోయిన శ్రీనివాసులు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మాజీ ఎంపీపీ, జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వివిఎస్ వరప్రసాద్ (బుజ్జి) జన్మదినం సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ చలి నుంచి ఉప శమనం కలిగించేందుకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని, వరప్రసాద్ మంచి మనసుతో ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాల యానికి 10సెంట్ల భూమిని పెదకూరపాడులో దానంగా ఇచ్చారన్నారు. బుచ్చయ్య పాలెం మాజీసర్పంచ్ పూర్ణ చంద్రరావు, జన చైతన్య సమితి నిర్వాహకులు ఏ.స్టాలిన్ బాబు మాట్లాడారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,కిన్నెర అంజయ్య, ఆలేటి వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో పొలం పిలుస్తుంది

ప్రజాశక్తి - కాకుమాను

ప్రత్తిపాడు మండల కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శనగ, మొక్క జొన్న పంటలను సందర్శించి శనగ పంటలో ఎండు తెగులు ఆశించిన మొక్కలు ఒక్కసారిగా కాడలతోపాటు ముడుచుకు పోయి చనిపోతాయని తెలిపారు. వేరు, కాండాన్ని చీల్చి చూసినపుడు గోధుమ లేదా నలుపు రంగులో చార కనిపిస్తుందన్నారు. ఈ తెగులు శిలింద్రము విత్తనము, మట్టి ద్వారా వ్యాపిస్తుందన్నారు. . నివారణకు ఎండుతెగులు ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతంలో 2 గ్రా. ట్రైకోడెర్మా విరిడిని 900 గ్రా. ల పశువుల ఎరువును మరియు 10గ్రా.ల వేప పిండితో కలిపి వాడాలి అని తెలియచేశారు. మొక్క జొన్నలో కాండం తొలుచు పురుగు గమనిస్తే ట్రైకోగ్రామా కిలోనిస్



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

పరన్నా జీవి గుడ్లని ఎకరాకు 2-3ట్రైకోకార్డ్స్ రూపంలో రెండు విడతలుగా 12, 22రోజుల పైరు దశలలో విడుదల చేయడం,మోనో క్రోటో ఫాస్ 36ఎస్.యల్ ఎకరాకు 320 మిల్లీ. లీలేదాక్లోరంట్రినిలిప్రోల్ (క్రోరాజెన్) ఎకరాకు60 మిలిలీటర్ను 200లీటర్ నీటిని కలిపి పైరు మొలకేతినా 10-12రోజులకు పిచికారీ చేయాలని తెలియ చేశారు. కార్యక్రమంలో రైతులు, విఏఏలు వై.నాగమణి, యన్.నిహారిక పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుకుందాం

ప్రజాశక్తి - తాడికొండ

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేస్తే బాలల హక్కులు కాపాడవచ్చునని రిసోర్స్ పర్సన్ బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు, పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ, ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించారు. అయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలలు నాలుగు రకాలుగా సమస్యల తో బాధ పడుతున్నారన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, అక్రమ రవాణా, బాలికలపై లైంగిక హింస (పోక్సో) అన్నారు. జీవో 31 ప్రకారం గ్రామస్థాయిలో బాలల హక్కుల కోసం ఒక పరిరక్షణ కమిటీ వేయాలని, సర్పంచ్ చైర్మన్‌గా మహిళా పోలీస్ కన్వీనర్ గా బాలలతో పని చేసే ప్రతి ఒక్క డిపార్టుమెంటుతో పాటు ఒక స్వఛ్ఛరేద సంస్థ, ఒక బాలిక, బాలుడు ఈ కమిటీల్లో ఉండాలన్నారు. ఎంతమంది కిషోర్ బాలికలు ఉన్నారు? ఎక్కడ బాల్యవివాహాలు జరుగు తున్నాయనే విషయాలు తెలుసుకోవడం సులభం అవుతుందని అన్నారు. సిస్టర్ డియానా మాట్లాడుతూ తమ సంస్థ 74 దేశాల్లో బాలల హక్కులపై మహిళల హక్కులపై పని చేస్తుందన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. ఇంటర్నెట్‌కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. కార్యక్రమంలో స్వఛ్ఛరేద సంస్థ ప్రతినిధులు బత్తులబాబు పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీ సులు, వెల్ఫేర్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఏడుకొండలు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా ఎం ఏడుకొండలుకు నాట్స్ ప్రతిభ పురస్కారం దక్కింది . ఈయన నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యా యులుగా పనిచేస్తున్నారు . నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ (నాట్స్) వారు 30 మంది ఉత్తమ ప్రధానోపాధ్యాయులు ప్రతిభా పురస్కారం కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలిపారు. బుధవారం నాట్స్ ప్రతినిధులు చైర్మన్, ప్రశాంత్ పిన్నమనేని, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి , కెఎస్ లక్ష్మణ్ రావు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే జానపద సాంస్కృతిక సంబరాల కార్యక్రమంలో 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు కవులకు నాట్స్ ప్రతిభ పురస్కారాలు తీసుకొననున్నట్లు చెప్పారు. ఏడుకొండలునుఉపాధ్యాయ బృందము పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వెలగ గోపీనాథ్ సర్పంచ్ వెలగ సాంబశివరావు వెలుగా పవన్ కుమార్, పలువురు అధికారులు అభినందించారు.

కూటమి ప్రభుత్వానికి పతనం ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రంలో వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వ పతనం ప్రారంభమైందని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.నరసరావుపేట లోని తన కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్‌శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా వైసిపి నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను స్పష్టంగా తెలిసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,31,000 వేల సంతకాల సేకరణ జరిగిందన్నారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమ ర్యాలీని విజయవంతం చేసిన వైసిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల తర్వాత పల్నాడు జిల్లాలో చేపట్టిన భారీ కార్యక్రమం శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని తెచ్చిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా ప్రజల తరఫున నిలబడి పోరాటాలు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మెడికల్ ప్రయివేటికరణ చేయడం వలన వైద్య విద్యార్థులు 50 శాతం సీట్లు కోల్పోతున్నారన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఉచిత వైద్య విద్య, పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్ష అవుతుందన్నారు. ఈ నెల 21న జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నరసరావుపేటలో వైసిపి తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

జిఎస్టి లోటు పూడ్చుకునేందుకే ఉపాధి రద్దు

ప్రజాశక్తి - మాచర్ల

పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం రద్దును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకస్తోందని ఇది జిఎస్టి లోటు పూడ్చుకోవడానికేనని ఈ చర్యలని ఆపార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పథకంలో మార్పులు, చేర్పులు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టమని, దీని వల్ల ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలో జరిగే ఉపాధి హామీ పథకాలకు దాదాపు రూ. 200 నుండి 250 కోట్ల నిధులు ఆగిపోవడమే కాకుండా రాష్ట్రానికి రూ. 25 30వేల కోట్ల నిధులు తగ్గుతాయని చెప్పారు. పథకాన్ని యధా తథంగా కొనసాగించాలని చేస్తున్నామని రామచంద్రారెడ్డి తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చిమాట వెంకటేశ్వర్లు, గాదె పుల్లారెడ్డి, కొమ్ము కొటేస్వరావు, నాసర్ వలి, బ్రాహ్మ రెడ్డి పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

378 రోజులకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 378 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, కార్మికులు షైక్ సుభాని, మల్లగురవయ్య, శివ కుమారి, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షలలో ఈ శారమ్మ, డి రమణమ్మ, ఎం శారదా, డి నాగమల్లేశ్వరి, డి సువర్ణ కుమారి కూర్చున్నారు. బూరగ అంకయ్య, షైక్ శంసుద్దీన్, ఎం.ఆశీర్వాదం, ఎన్ సుబ్బారావు, డి.నాగేశ్వరావు, వై యహెూషువ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలు దయనీయ స్థితిలో ఉన్నాయనీ, వారికి రావలసిన నష్ట పరిహారం మంత్రినారాలోకేష్ జోక్యం చేసుకొని త్వరలో పరిష్కరించాలని కోరారు.

శంకర్ విలాస్‌పై దుష్ప్రచారం తగదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సత్తెనపల్లిలో ఓడిపోయి గుంటూరు వచ్చి అభివృద్ధి పనులను అడ్డుకునేలా మాట్లాడటం వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబుకు తగదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరులో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంపై వైసిపి నాయకులు లేనిపోని మాటలు మాట్లాటడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆర్‌వోబికి, ఫైవోవర్‌కు తేడా తెలియని వారి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యేలను డమ్మిలుగా మార్చి పాలన చేశారని ఇప్పుడు తాము నిత్యం ప్రజల్లో ఉండి అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక తమను డమ్మీలు గా వ్యాఖ్యలు చేస్తున్నారని తాము డమ్మిలో డైనమిక్ గునపాలో త్వరలో వైసిపి వారికి తెలుస్తుందన్నారు. బ్రిడ్జి నిర్మాణం వల్ల ప్రజలకు కొన్ని రోజులు అసౌకర్యం ఉంటుందని కానీ దీర్ఘకాలికంగా అనేక ప్రయోజనాలు ఉంటాన్నారు.



విద్యార్థిచే కేక్ కట్ చేయిస్తున్న ఉపాధ్యాయులు

వికలాంగ చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

ప్రజాశక్తి - కాకుమాను

కాకుమాను మండలంలో భవిత సెంటర్‌లో3 వ తరగతి విద్యార్థిని షేక్. జాకీయా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఉపాధ్యాయులు ఎంఇఓ కేఫ్.కెనడి ఐఆర్పీ ఉపాధ్యా యులు టి. దయమ్మ ఏం.శ్రావణి విద్యార్థి ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదే రోజున విద్యార్థి పుట్టిన రోజు కావడంతో విద్యార్థిని పాఠశాలకు పిలిపించి తల్లిదండ్రుల అధ్వర్యంలో పుట్టిన రోజువేడుకలు నిర్వహించారు. ఎంఇఓ కెన్నడీ మాట్లాడుతూ. విభిన్న ప్రతిభావంతులకు మనోధైర్యం నింపాలనీ, ప్రతిభావంతులకు విద్యా విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉన్నవి అని టి.దయమ్మ తేలయచేశారు. దివ్యాంగులలోని శక్తి సామర్థ్యాలను గుర్తించి వారిని తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాట్లు చేసిందని శ్రావణి తెలిపారు. విభిన్న ప్రతిభా - వంతులైన వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్ధులు, తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జికెఆర్ పాఠశాలలో ఎంఇఒ విచారణ

ప్రజాశక్తి-గుంటూరు

జికెఆర్ పాఠశాలలో బాలికలను మోకాలిపై నిల్చోబెట్టటంపై తల్లిదండ్రుల ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. డిఇఒ ఆదేశాల మేరకు గుంటూరు మండల విద్యాశాఖ అదికారి ఖుద్దూస్ పట్టాభిపురంలోని సదరు పాఠశాలలో మంగళవారం విచారణ చేపట్టారు. 3వ తరగతి చదువుతున్న సదరు బాలికను మోకాలిపై నిల్చోబెట్టారని నిర్ధారించారు. అధికారుల విచారణ నేపథ్యంలో బాలికపై దండనకు కారణమైన ఇన్‌ఛార్జి టీచర్ శైలజ, గుమస్తా సునీతను బాధ్యులుగా గుర్తించారు. వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం పిల్లలపై దండన నేరమని అధికారులు స్పష్టం చేశారు. పాఠశాలపై తదుపరి చర్యలకు సిద్ధమౌతున్నట్లు తెలిసింది. అలాగే చైల్డ్‌రైట్స్‌కు కూడా నివేదిస్తున్నట్లు సమాచారం.

నేటి నుండి కిట్స్‌లో ఉపాధ్యాయులకు బూట్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సుబ్బారావు

ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఎఐసిటిఇ), కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలోని వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో నేటి నుండి మూడ్రోజుల పాటు పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కోసం ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్‌క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఎఐసిటిఇ, కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్, ఎన్‌సిఇఆర్‌టి స్కూల్ ఇన్నోవేషన్ సెల్, వాద్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల్లో ఇన్నోవేషన్, డిజైన్ థింకింగ్, వ్యాపారోన్ముఖ దక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వర రెడ్డి హాజరవుతారని తెలిపారు. సమావేశంలో కళాశాల సెక్రటరీ కె.శేఖర్, డైరెక్టర్ డాక్టర్ కె. హరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు, ఎస్‌పిఒసి డాక్టర్ అరుణ పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు


రైతులు, కూలీలతో మాట్లాడుతున్న విద్యార్థులు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఓబులునాయుడుపాలెం, పొత్తూరు, యనమ దల, చౌడవరం, కొండెపాడు, కోయవారిపాలెం, బొర్రా వారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం గ్రామాలలో పర్యటించి, గ్రామీణ జీవన విధానాన్ని పరిశీలించారు. రైతులు, పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతికత, డిజిటల్ సాధనాలు, స్మార్ట్ వ్యవసాయ విధానాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



విజేతలతో పాఠశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కెఎల్‌పి స్కూల్లో స్పెల్‌బి పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో మంగళవారం రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 24 పాఠశాలలు పాల్గొన్నాయి. పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆంగ్లభాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సరళ పదాల నుండి కఠిన పదాలు నేర్చుకోవాలన్నారు. చిన్న కథలు, పుస్తకాలు చదవటం, మాట్లాడటం ద్వారా భాష అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులు ఆంగ్ల మాధ్యమంలోనే ఉంటున్నందున ప్రతి ఒక్కరూ భాషపై పట్టు సాధించాలన్నారు. అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రాధాన్యతను వివరించారు. ఈ పోటీలకు ఆర్‌విఆర్ అండ్ జెసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రజిని జడ్జిగా వ్యవహరించారు. పోటీల్లో కెఎల్‌పి విద్యార్థులు జి.సాయిరాం, ఎస్.కె.ఆలియా ఫిరదోస్‌కు ప్రథమ బహుమతి, వివా ద స్కూల్ విద్యార్థులు సిహెచ్.శేషసాయి కార్తికేయ, బి.సౌరవ్ కార్తికేయన్ ద్వితీయ బహుమతి, స్టెమ్ స్కూల్ విద్యార్థులు ఎం.కీర్తన, ఎం.ప్రణతి మూడవ బహుమతి గెలుపొందారు. విజేతలకు పాఠశాల సెక్రెటరీ చేతులమీదుగా నగదు బహుమతులు అందజేశారు.

వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు


విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ సలీంభాషా

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్.సలీం భాష మంగళవారం గుంటూరు నగరం, సంజీవయ్య నగర్‌లోని డాక్టర్ పిపిడి మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, నాజ్ సెంటర్ వద్ద గల ఎస్‌జెఆర్‌ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ పేపర్లను తనిఖీ చేశారు. వంద రోజుల ప్రణాళిక విషయంలో తేడా వస్తే సహించేది లేదన్నారు. షెడ్యూలు ప్రకారం అమలు కావాలని, 10వ తరగతి విద్యార్థులు అందరూ వందశాతం రాసే విధంగా చూడాలని, మూల్యాంకనం చేసి, రిజల్ట్ ఇచ్చి అత్యధిక మార్కులు పొందిన వారిని అభినందించాలన్నారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సఖ్యతగా ఉండి పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలయ్యే విధంగా చూసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షల ఫలితాల్లో గుంటూరు జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉండే విధంగా సమైఖ్యంగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ఎంఎం అబ్దుల్ ఖుద్దూస్, హెచ్ఎం పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు


కాల్వలను పరిశీలిస్తున్న కమిషనర్

గుంటూరు నగరంలో మైక్రోప్యాకెట్స్ వారీగా ప్రతి సచివాలయం పరిధిలో డ్రైన్ల శుభ్రంపై ప్రజారోగ్య అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం అమరావతి రోడ్డు, నగరాలు, రెడ్డిపాలెం, నాయడుపేట, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజారోగ్య కార్మికులు మధ్యాహ్నం సమయంలో తప్పనిసరిగా డ్రైన్లు శుభ్రం చేయాలన్నారు. అమరావతిరోడ్డులో ప్రియాగార్డెన్స్ వద్ద డ్రైన్‌లో వ్యర్థాలు నిలిచి ఉండడం గమనించి, సంబంధిత కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, శానిటేషన్ కార్యదర్శుల వారీగా డ్రైన్ల శుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పర్యటనలో డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, డిఈఈ రమేష్, ఇంజినీరింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ యజమానులు నిబంధనలు పాటించాలి..

ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ – 2025 ప్రకారం ఫ్లెక్సీ బ్యానర్లు ప్రింటింగ్ యజమానులు నిబందనలు పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఫ్లెక్సీ ప్రింటర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల గోడలపై, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్స్ అంటించడం, బ్యానర్లు నిషేధమని, ఏమైనా బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జిఎంసికి నిర్దేశిత చలాన చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ వారు ముద్రించే బ్యానర్లలపై తప్పనిసరిగా ప్రింటర్, ప్రింటింగ్ ప్రెస్, ముద్రించిన కాపీలు, అనుమతి కాపీని తప్పనిసరిగా ముద్రించాలన్నారు. నిబందనలు పాటిస్తూ జిఎంసికి సహకరించే వారికి ప్రతి 6 నెలలకు గుర్తించి ప్రత్యేక ఇన్సెంటివ్ అందిస్తామన్నారు. నిబందనలు ఉల్లంఘన చేస్తే చట్టపరంగా భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపీలు, ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం మహిళాగ్రీవెన్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహిళల నుంచి వచ్చే విజ్ఞాపనలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ప్రతివారం తన కార్యాలయంలో నిర్వహించే మహిళా గ్రీవెన్సును కొనసాగింపులో భాగంగా మంగళవారం ఆమె మహిళల నుంచి వినతులను స్వీకరించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళా గ్రీవెన్సను పూర్తిగా ఓపెన్ వేదికగా నిర్వహిస్తూ, మహిళలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, సాధ్యమైన పరిష్కారాలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఒక ఊరట కలిగించడమే కాదు, సమస్యలు పరిష్కరించి వారికి ఆనందం ఇవ్వడమే మా లక్ష్యమని తెలిపారు. మహిళలు సమస్య రహితంగా, ఆర్థికంగా బలంగా, గౌరవంగా, స్వావలంబనతో ముందుకు సాగాలి అనే సత్సంకల్పంతో ఈ మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇది తొమ్మిదో గ్రీవెన్స్‌గా విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో మహిళలందరూ సమస్యల నుంచి విముక్తి పొందాలన్న ఆలోచనతో నాయకులు, కార్యాలయ సిబ్బంది టీమ్ వర్క్‌తో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.



చలపతి కాలేజీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో మూడ్రోజులపాటు నిర్వహించనున్న అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ వార్షిక మహాసభలో భాగంగా 'సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్, బయోమెడికల్ సైన్సెస్‌తో సాంకేతికత సమన్వయం' అనే అంశంపై మంగళవారం సదస్సు ప్రారంభించారు. సదస్సుకు చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వి.అంజనేయులు, సెక్రటరీ వై.సుజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి హాజరై ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఉన్నత విద్య, పరిశోధన నాణ్యత, పరిశ్రమ–అకాడమియా అనుసంధానం వంటి అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న పరిశోధనా ధోరణులు, వైద్య శాస్త్రాల్లో టెక్నాలజీ పాత్రపై ప్రసంగించారు. అంతర్జాతీయంగా వివిధ యూనివర్సిటీలకు చెందిన అధ్యాపకులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామారావు మాట్లాడుతూ ఈ సదస్సులో దేశంలోని 12 రాష్ట్రాలకు చెందిన 50కిపైగా ప్రముఖ విద్యాసంస్థల నుండి 1250 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


సావనీర్ ఆవిష్కరిస్తున్న మధుమూర్తి, ఇతర అతిథులు